క్లుప్తంగా

ఇండస్ట్రియల్ విజిట్స్ విద్యార్థులకు ఉపయోగం

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): పుస్తకాల్లో చదువుకున్న అంశాలు పరిశ్రమల్లో ఎలా అమలవుతాయనే విషయాలను స్వయంగా చూసి జ్ఞానాన్ని పెంచుకునేందుకు ఇండస్ట్రియల్ విజిట్స్ విద్యార్థులకు ఉపయోగపడతాయని ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఏఐ) విజయవాడ బ్రాంచ్ చైర్మన్ జయంత్ ఉప్పులూరి చెప్పారు. ఐసీఏఐ విజయవాడ బ్రాంచ్, స్టాండ్స్ ఫర్ ది సదరన్ ఇండియా చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ స్టూడెంట్స్ అసోసియేషన్(సికాసా) సంయుక్త ఆధ్వర్యంలో ఇండస్ట్రియల్ విజిట్ శుక్రవారం జరిగింది. అందులో భాగంగా నగరంలోని టీఎం బేకరీ ప్రొడక్షన్ ప్రయివేట్ లిమిటెడ్‌ను చార్టర్డ్ అకౌంటెంట్ (సీఏ) విద్యార్థులు సందర్శించారు. పారిశ్రామిక రంగంలో ఉత్పత్తి ప్రక్రియలు, యాజమాన్య నిర్వహణ, కాస్టింగ్, అకౌంటింగ్ విధానాలు, సరఫరా వ్యవస్థలపై ప్రత్యక్ష అవగాహన కల్పించే ఉద్దేశంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు జయంత్ ఉప్పులూరి అన్నారు. సికాసా విజయవాడ బ్రాంచ్ చైర్మన్ అజయ్ చౌదరి బొర్రా మాట్లాడుతూ ఇలాంటి విజిట్స్‌లో యువత పాల్గొంటే ఎటువంటి ఉద్యోగ అవకాశాలు ఉంటాయనే విషయాలపై అవగాహన ఏర్పడుతుందన్నారు. ఐసీఏఐ విజయవాడ బ్రాంచ్ కార్యదర్శి వేమూరు వీర పవన్ కుమార్,వైస్ చైర్మన్ మనీష్ కుమార్ జైన్, కోశాధికారి టి.వినీల్ తదితరులు పాల్గొన్నారు.

నిగ్గు తేలుస్తారా?

- సీబీఐ చేతికి సాయికృష్ణ లాకప్‌డెత్ కేసు
- బాధిత కుటుంబానికి న్యాయం జరుగుతుందా?
- పెద్ద తలకాయలు బయటకు వస్తాయా?
- పంచాయితీ చేసిన జనసేన నేతలను కేసులో చేరుస్తారా?

సాక్షి ప్రతినిధి, విజయవాడ: నగరం నడిబొడ్డున ఒక కాపు యువకుడిని లాకప్‌డెత్ చేస్తే కూటమి ప్రభుత్వం పట్టించుకోకపోగా ఆ కేసును మాఫీ చేయాలని ప్రయత్నించిన సంగతి రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. ఏకంగా జనసేన నేతలే ఈ పంచాయితీని నిర్వహించారు. కేసు లేకుండా సెటిల్ చేసేందుకు లాకప్‌డెత్ చేసిన సీఐతో పాటు ప్రభుత్వం తరఫున ప్రయత్నాలు చేశారు. సాయికృష్ణ కుటుంబస్థులు అంగీకరించకపోవడంతో కేసు బయటకు వచ్చింది. ఈ కేసులో సీఐ నాగరాజును, కిందిస్థాయి సిబ్బందిని మాత్రమే చూపించి కమిషనరేట్‌కు చెందిన కీలక అధికారులను తప్పించే ప్రయత్నాలు జరిగాయని విమర్శలు ఉన్నాయి.

'నాగరాజు' చుట్టే 'సిట్' విచారణ

ప్రభుత్వం వేసిన సిట్ కూడా కేవలం నాగరాజు చుట్టే విచారణ జరిపింది. అసలు సాయికృష్ణను నాగరాజు చంపాలనుకోవడం వెనుక కారణం ఏంటనే అంశాన్ని తన ఛార్జ్‌షీట్‌లో ఎక్కడా ప్రస్తావించలేదు. పైగా లాకప్‌డెత్ అంశాన్ని కూడా లాకప్‌లో టార్చర్ చేశారు వేరే చోట చనిపోయాడని చెప్పే ప్రయత్నం సిట్ చేసింది.

సీబీఐకి ఇవ్వాలని పిటిషన్లు

ఈ కేసులో డీజీపీని ఏ1గా, విజయవాడ పోలీసు కమిషనర్‌ను ఏ2గా, స్థానిక ఎస్‌పీని ఏ3గా పెట్టాలని తిరుపతి ఎంపీ గురుమూర్తి కేసు వేశారు. సాయికృష్ణ తల్లితో పాటు మరికొందరు ఈ కేసును సీబీఐకి ఇవ్వాలని పిటీషన్లు వేశారు. వీటిని విచారించిన హైకోర్టు ఈ కేసును సీబీఐ విచారణకు ఇస్తూ ఆదేశాలు జారీ చేసింది. దీనిపై సాయికృష్ణ

నిందితుడు మాజీ సీఐ నాగరాజును అరెస్టు చేసి తీసుకెళ్తున్న దృశ్యం (ఫైల్)

తల్లి విజయలక్ష్మి హర్షం వ్యక్తం చేశారు. నాగరాజు తోపాటు ఇతర నిందితులకు చెయిల్ ఇవ్వవద్దని, ఇస్తే తన ప్రాణాలకు ముప్పు ఉంటుందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు.

ఉన్నతాధికారుల పాత్రపై సీబీఐ నిగ్గు తేల్చాలి

గాదె సాయికృష్ణ లాకప్‌డెత్ హత్య కేసు సీబీఐ అయినా నిగ్గు తేలుస్తుందా లేదా అన్నది వేచి చూడాల్సిందే. ఈ కేసు పోలీసు వ్యవస్థలో ఉన్న లోపాలు, తాము ఏమైనా చేయవచ్చనే తెగింపు, మానవహక్కులపై తీవ్ర ప్రశ్నలు లేవనెత్తింది. అసలు సాయికృష్ణను మార్కాపురం నుంచి ఎందుకు తీసుకువచ్చారు. నాన్‌బెయిలబుల్ వారంట్ అమలు చేయాల్సి ఉండగా, పోలీసులు తమ కస్టడీలో చిత్రహింసలు పెట్టి ఎందుకు చంపేశారనే అంశంపై ఇప్పటికీ సిట్ తేల్చలేదు. సాయికృష్ణను తీసుకువచ్చిన దగ్గర నుంచి చంపేసి మృతదేహాన్ని దహనం చేయడం, సీసీ ఫుటేజ్ ధ్వంసం చేయడం వంటి అంశాల్లో ఉన్నతాధికారుల పాత్ర ఏంటి? ఇంత సంఘటన జరిగితే కమిషనరేట్ ఉన్నతాధికారుల బాధ్యత ఉండదా అన్న అంశాన్ని సీబీఐ తేల్చాల్సి ఉంది. ఈ లాకప్‌డెత్ వెనుక బయటకు రాని విషయాలు ఏంటనే ఇప్పటికైనా వెలుగు చూస్తాయా అన్నది సీబీఐ విచారణలో తేలాల్సి ఉంటుంది.

చిత్రహింసలు పెట్టి..

గాదె సాయికృష్ణను 2026 మే 6వ తేదీన మార్కాపురం ప్రాంతంలో టాస్క్‌ఫోర్స్ సిబ్బంది అదుపులోకి తీసుకుని విజయవాడలోని కృష్ణలంక పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చారు. అతన్ని కోర్టుకు అప్పగించకుండా లాకప్‌లో చిత్రహింసలు పెట్టి చంపి, శవాన్ని అదృశ్యం చేశారు. సాయికృష్ణ తల్లి గాదె విజయలక్ష్మి తన కుమారుడు కనిపించడం లేదని హైకోర్టును ఆశ్రయించారు. సాయికృష్ణను పోలీసులు తీసుకెళ్లారని, తన కుమారుడి ఆచూకీ చెప్పడం లేదని, పోలీస్ స్టేషన్‌లో గాయాలతో ఉన్న తన కుమారుడిని చూశానని, నీ కొడుకుపై ఆశలు వదులుకోవాలని సీఐ బెదిరించినట్లు ఆమె ఆరోపించారు. తన కొడుకు బూడిద అయినా ఇవ్వాలంటూ ఆమె పోలీసుల చుట్టూ తిరిగి ప్రాధేయపడింది. పోలీసు కమిషనర్‌ను కలిసినా ఆయన ఫిర్యాదుపై స్పందించి ఎఫ్ఐఆర్ నమోదు చేయించలేదు. దీనిపై ఆమె కోర్టును ఆశ్రయించారు. పోలీసులు కోర్టుకు కూడా తప్పుడు సమాచారం ఇచ్చారు. తమ కస్టడీలో లేడని చెప్పారు.

మాజీ సీఎం జగన్ పరామర్శతో.. దిగొచ్చిన ప్రభుత్వం

అయితే ఈ అంశంలో వైఎస్సార్ సీపీతో పాటు ప్రజా సంఘాలు స్పందించి ఉద్యమించడంతో పోలీసులు దిగివచ్చారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి.. సాయికృష్ణ కుటుంబస్థులను పరామర్శించడంతో ప్రభుత్వం నష్ట నివారణ చర్యలకు దిగింది. నాటి సీఐ నాగరాజును సస్పెండ్ చేయడంతో పాటు అతనిపై కేసు పెట్టి అరెస్టు చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు సాయికృష్ణ తల్లిని పిలిపించి మాట్లాడి న్యాయం చేస్తామని చెప్పి కేసు తీవ్రత తగ్గించే ప్రయత్నం చేశారు. అయితే వైఎస్సార్‌సీపీ కూడా న్యాయపోరాటానికి దిగడంతో ప్రభుత్వం సిట్ వేసి విచారణ పేరుతో కథ నడిపించింది. చివరికి నాగరాజు అతని సిబ్బందే కారణం అంటూ ఛార్జ్‌షీట్ వేశారు.

స్వతంత్ర దర్యాప్తు చేస్తేనే..

సాయికృష్ణను అదుపులోకి తీసుకోవాలని కృష్ణలంక సీఐ టాస్క్‌ఫోర్స్‌ను ఎందుకు కోరారు. ఆగమేఘాలపై తీసుకువచ్చి కృష్ణలంకలో అప్పగించిన తర్వాత ఆ విషయంపై ఉన్నతాధికారులు ఎందుకు స్పందించలేదు.

అసలేం జరిగింది. ఏమైనా ప్రైవేటు సెటిల్‌మెంట్‌ల వ్యవహారం ఉందా అన్న అనుమానాలను సీబీఐ స్వతంత్ర దర్యాప్తు చేస్తే బయటపడే అవకాశం ఉంది.

మిథున్‌రెడ్డిపై దాడి హేయం

వైఎస్సార్ సీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్

లబ్బీపేట(విజయవాడ తూర్పు): వైఎస్సార్ సీపీ ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిపై టీడీపీ గూండాల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆ పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్ పేర్కొన్నారు. పార్లమెంటు సభ్యునిగా ఉన్న ప్రజాప్రతినిధిపై టీడీపీ గుండాలు దాడికి పాల్పడటం ప్రజాస్వామ్య వ్యవస్థపై దాడి చేయడమేనని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. జెడ్ ప్లస్ భద్రత ఉన్న వ్యక్తిపై సైతం టీడీపీ గూండాలు దాడికి తెగబడటం రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితికి అద్దం పడుతోందన్నారు. కూటమి ప్రభుత్వం వ్యవస్థలను ఉపయోగించుకుని అణచివేతకు పాల్పడినా, ప్రాణాలకు తెగించైనా ప్రజల పక్షాన పోరాటం చేసేందుకు తమ పార్టీ సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. మిథున్‌రెడ్డిపై జరిగిన దాడిని కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా పరిగణించి, ఘటనపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అవినాష్ డిమాండ్ చేశారు.

గెలుపుపై నమ్మకం లేకే టీడీపీ అరాచకాలు: గౌతంరెడ్డి

మధురానగర్(విజయవాడ సెంట్రల్): రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ఘట్టం ఉద్రిక్తతలు, అక్రమ అరెస్టుల మధ్య కొనసాగుతోందని వైఎస్సార్ సీపీ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పూనూరు గౌతమ్‌రెడ్డి విమర్శించారు. విజయవాడ సత్యనారాయణపురంలో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో గెలుపుపై నమ్మకం లేకనే టీడీపీ ప్రభుత్వం అరాచకాలు, కుయుక్తులకు పాల్పడుతోందని ధ్వజమెత్తారు. ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకతను చూసి భయపడే అధికార పార్టీ.. పోలీసుల సపోర్ట్‌తో దాడులను ప్రోత్సహిస్తోందని మండిపడ్డారు. పల్నాడు జిల్లా దాచేపల్లిలో.. సాఫ్ట్‌వేర్ ఉద్యోగం వదిలి స్థానిక ఎన్నికల్లో పోటీ చేస్తున్న కొప్పుల రవిని అక్రమంగా అరెస్ట్ చేయడం దారుణమైన చర్యగా అభివర్ణించారు. ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికల్లో పోటీ చేయాలనుకుంటున్న యువతను బెదిరించడం సరి కాదని హితవు పలికారు. ఎంపీ మిథున్‌రెడ్డిపై దాడి చేయడం, వాహనాలను ధ్వంసం చేయడం, పుంగనూరులో నామినేషన్లకు వెళ్లకుండా అడ్డుకోవడం హేయమైన చర్య అని ఆయన మండిపడ్డారు. వ్యతిపక్ష నేతలు, అభ్యర్థులపై జరుగుతున్న దాడులను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న అధికార పార్టీ తీరును ప్రజలు గమనిస్తున్నారని, త్వరలోనే బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

ఆటలో మృత్యువు.. కన్నవారికి తీరని శోకం

మృతుడు నాగదుర్గత్రిలోక్ (ఫైల్)

పెనమలూరు: అదుకోవడానికి వెళ్లిన కుమారుడు విగతజీవిగా మారడం.. కన్నవారికి తీరని శోకంగా మారింది. కానూరు ఎస్ఐ సందీప్ తెలిపిన వివరాల ప్రకారం కానూరుకు చెందిన కొరుమిల్లి జోగారావు రామాలయం వీధిలో ఒక అపార్టుమెంట్‌లో వాచ్‌మెన్‌గా పని చేస్తున్నాడు. అతనికి భార్య సత్య, కుమారులు నాగదుర్గత్రిలోక్ (11), మోక్షితేరామ్ ఉన్నారు. అయితే శుక్రవారం అపార్టుమెంట్ సమీపంలో ఒక్కసారిగా పెద్ద పేలుడు వినిపించింది. ఇంట్లో ఉన్న తల్లి సత్య బయటకు వెళ్లి చూడగా పెద్దకుమారుడు నాగదుర్గత్రిలోక్ తలకు తీవ్ర గాయాలతో పడిపోయి ఉన్నాడు. కుమారుడిని వెంటనే కానూరులో ప్రైవేటు ఆస్పత్రికి చికిత్సకు తీసుకు వెళ్లారు. అక్కడ పరీక్షలు చేసిన వైద్యులు బాలుడు మృతి చెందినట్లు ధ్రువీకరించారు. ఘటనా స్థలం వద్ద పరిశీలించగా మృతుడు నాగదుర్గత్రిలోక్.. మరో ముగ్గురు చిన్నారులు టపాకాయలు కాలుస్తూ అక్కడే ఉన్న పెయింటింగ్ డ్రమ్ములో వేశారు. దీంతో డ్రమ్ము ఒక్కసారిగా పేలటంతో బాలుడు మృతి చెందాడు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): ఏపీ సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపీసీపీడీసీఎల్)లో పని చేస్తున్న ఉద్యోగులు, పదవీ విరమణ చేసిన వారి సమస్యలను మూర్తి దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా వైద్య సంబంధిత అంశాలు, పదోన్నతులు, పెన్షన్లు, ఉద్యోగుల బదిలీలు, క్రమశిక్షణ చర్యలకు సంబంధించిన పెండింగ్ కేసులు తదితర అంశాలను తెలియజేశారు. కార్యక్రమంలో సీఈఎం (హెచ్ఆర్)జి.జయకిషోర్ బాబు, సీఈఎం (ఫైనాన్స్) ఎ.రాందాస్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

నేడు దుర్గమ్మ దర్శనానికి మధ్యప్రదేశ్ సీఎం

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): దేవీ శరన్నవరాత్రోత్సవాల సందర్భంగా విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మను మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ శనివారం దర్శించుకోనున్నారు. ఆయన విచ్చేయనుండటంతో ఆలయ ప్రాంగణంలో సెక్యూరిటీ సిబ్బంది ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఆయన ఏ మార్గం నుంచి ఆలయంలోకి ప్రవేశిస్తారు.. దేవస్థాన ప్రాంగణంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను భద్రతా సిబ్బంది క్షుణంగా పరిశీలించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో విజయవాడ పోలీసులు సిబ్బందితో కొద్దిసేపు మాట్లాడారు. శనివారం ఆయన ఏ సమయానికి అమ్మవారి దర్శనానికి వస్తారనే అంశంపై ఇంకా స్పష్టత రాలేదు.

జనసాధారణప్రత్యేక రైళ్లు

రైల్వేస్టేషన్: ప్రయాణికుల రద్దీ దృష్ట్యా విజయవాడ-విశాఖపట్నం, విజయవాడ-పలాస మధ్య ప్రత్యేక జనసాధారణ రైళ్లు నడపనున్నట్లు విజయవాడ రైల్వే పీఆర్ఓ సుస్రత్ మండ్రువ్వడ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడ-విశాఖపట్నం (07717) ఈ నెల 17న, విజయవాడ-విశాఖపట్నం (07718) ఈ నెల 19న నడవనున్నాయి. ఈ రైలు రెండు మార్గాల్లో దువ్వాడ, అనకాపల్లి, తుని, సామర్లకోట, రాజమండ్రి, తాడేపల్లిగూడెం, ఏలూరు స్టేషన్‌లలో ఆగుతుంది. విజయవాడ-పలాస (07452) ఈ నెల 17, 18 తేదీల్లో, పలాస-విజయవాడ (07451) ఈ నెల 18, 19 తేదీల్లో నడవనున్నాయి. రెండు మార్గాల్లో ఈ రైలు ఏలూరు, తాడేపల్లిగూడెం, రాజమండ్రి, సామర్లకోట, తుని, అనకాపల్లి, దువ్వాడ, విశాఖపట్నం, సింహాచలం, పెందుర్తి, కొత్తవలస, విజయనగరం, చీపురుపల్లి, పొందూరు, శ్రీకాకుళంరోడ్డు, నౌపడా స్టేషన్లలో ఆగుతుంది.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచ్, 3వ అంతస్తు, కిఫ్సి మేడమీద, సూర్యప్రకాష్ స్క్వేర్, గురునానక్ నగర్ రోడ్డు, ఎన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ - 520008. ఆంధ్రప్రదేశ్. ఫోన్ :0866-2546922

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ జి. శేఖర్ (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం. : 99899 33474
ఆస్తి తనిఖీ కొరకు : 99204 59242

Appendix – IV –A
[See Proviso to rule 8(6) R/w 9(1)]
స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు 9(1)లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటార్ స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు) వారు డిమాండ్ నోటీసు తేదీ:12-05-2025 ప్రకారం తేదీ:12-05-2025 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.33,84,380/- మరియు + తేదీ:13.05.2025 నుండి తదుపరి వడ్డీ, ఖర్చు మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలు మొదలగునవి (తదుపరి జమలు ఉన్నచో తీసివేయబడును) వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి వారినే స్వాధీనత పరచుకోబడిన బ్యాంక్ తనఖాఆధీనంలో నున్న దిగువ వివరించిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా ఉన్నది అలానే" ఏది ఎలా వుంటే అలానే" మరియు "అక్కడ ఏది ఉన్నదో అది" పద్ధతిపై" తేదీ:19-11-2026న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) ఇందుమూలముగా సూచించబడుచున్నది. ఋణగ్రహీతల చిరునామా: శ్రీమతి రేకపల్లి స్వాతి, భర్త: రేకపల్లి సత్య వరప్రకాష్, డి.నెం.41-26-21, పాత పోస్టాఫీసు రోడ్డు, రజక వీధి, కృష్ణలంక, విజయవాడ-520013 వేరొక చిరునామా ఫ్లాట్ నెం.201, మొదటి అంతస్తు, వెంకట సాయి ఎన్‌క్లేవ్, ఉయ్యూరు నగర పంచాయితీ & మండలం, కృష్ణా జిల్లా

షెడ్యూలు ఆస్తి వివరములు:
షెడ్యూలు-1వ ఐటెమ్: కృష్ణా జిల్లా, ఉయ్యూరు సబ్ రిజిస్ట్రార్ వారి యలవాలా, ఉయ్యూరు మండలం, ఉయ్యూరు నగర పంచాయితీ ఉయ్యూరు రెవెన్యూ గ్రామంలోని ఆస్తి పై స్వభావమలో ఉదహరించిన విధముగా నాకు సంక్రమించి నేటివరకు నా యొక్క సంపూర్ణ స్వాధీన అనుభవపాక్కు భుక్తములలో వుండియున్న ఉయ్యూరు గ్రామ రీ.స.నెం.663కు దాఖలా బోర్డ్‌నెం.7-377కు నకు సమీపమున గల మ.గ.400లు ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు: తూర్పు : పర్వతనేని కృష్ణకుమారి గారి ఆస్తి- 45 అడుగు, దక్షిణం : పర్వతనేని కృష్ణకుమారి గారి ఆస్తి-80 అడుగు, పడమర : 33 అడుగు వెడల్పు గల రోడ్డు- 45 అడుగు, ఉత్తరం : పర్వతనేని కృష్ణకుమారి గారి ఆస్తి-80 అడుగు.
ఈ హద్దుల మధ్య మ.గ.400లు సందు ఆనిర్దిష్టపు అనడివైడెడ్ వీరు మ.గ.39.56లు లేక మ.మీ.33.06చదరపు.
2వ అంతస్తు: పై 1వ అంతస్తు ఫ్లాట్ నందు నిర్మించబడిన "వెంకట సాయి ఎన్‌క్లేవ్" నందలి ఫస్ట్ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నెం.201గుగా గల ఫ్లాట్‌నకు హద్దులు. తూర్పు : 6.మెన్ టు స్ట్రై, దక్షిణం : 6.మెన్ టు స్ట్రై, పడమర : మెట్లు, లిఫ్ట్ మరియు కామన్ కారిడార్, ఉత్తరం : 6.మెన్ టు స్ట్రై, ఈ హద్దుల మధ్య మ.గ.906 చ.అ ఫ్లాట్ ఏరియా, మ.గ.129.43లు కామన్ ఏరియా, మ.గ.113లు కార్ పార్కింగ్ గల ఫస్ట్ ఫ్లోర్ ఫ్లాట్ నెం.201గుగా గల యావత్ ఆస్తి సేలీ డీడ్ డాక్యుమెంట్ నెం.3142/2023, తేదీ:22.05.2023, రెజిస్టర్డ్, ఉయ్యూరు ప్రకారం శ్రీమతి రేకపల్లి స్వాతి, భర్త: రేకపల్లి సత్యవర ప్రకాష్ గారికి చెందినది.

రిజర్వు ధర : రూ.29,70,000/- ధరావత్తు : రూ.2,97,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఇ-వేలం తేదీ : 19-11-2026, సమయం : ఉ॥ 11.00 గంటల నుండి సా॥ 04.00 గంటల వరకు
వేలం పూర్తయ్యే వరకు ప్రతి బిడ్‌కు 5 నిముల అపరిమిత పొడిగింపు కలదు

స్థిర ఆస్తి తనిఖీ తేది మరియు సమయం : తేది:17-10-2026 నుండి 18-11-2026 వరకు ఉ॥10.00 గంటల నుండి సా॥ 04.00 గంటల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు
1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices లో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇమండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీస్ ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.com ను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు స్టేటుటరీ/నాన్ స్టేటుటరీ బకాయిలు, పన్నులు, సెస్సు, ఎస్కెలేషన్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.
గమనిక : ఆస్తి గల వివరము ఇ-వేలం మొదలుకంటే PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే వివరము యొక్క "వాలిడ్"గా పరిగణించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో జరి జరుగుటకు సమయం పట్టవచ్చు. కావున వివరము చివరి సమయంలో ఇబ్బందులు నివారించుటకు తన ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిని సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలని సూచించబడినది.
ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 194-1A యొక్క ప్రొవిజన్స్ ప్రకారం అమ్మకం జరుగును.

తేది: 15-10-2026, ప్రదేశం: విజయవాడ | సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచ్, 3వ అంతస్తు, కిఫ్సి మేడమీద, సూర్యప్రకాష్ స్క్వేర్, గురునానక్ నగర్ రోడ్డు, ఎన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ - 520008. ఆంధ్రప్రదేశ్. ఫోన్ :0866-2546922

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ షాహన్నా హుస్సేన్ (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం. 99891 79786
ఆస్తి తనిఖీ కొరకు : 96401 64119

Appendix – IV –A
[See Proviso to Rule 8(6) R/w Rule 9(1)]
స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు రూల్ 9(1) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటార్ స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) వారికి ఋణగ్రహీతలు: శ్రీమతి సత్యా జ్యోతి, భర్త : సత్యా శ్రీధర్, 9-6-24, ఫ్లాట్ నెం.401, రమ్య ఎన్‌క్లేవ్, ఎల్.బి. కాలనీ, కిరాణా పాలెం, కిరాణా పార్క్ దగ్గర, విశాఖపట్నం - 530017. వేరొక చిరునామా: శ్రీమతి సత్యా జ్యోతి, భర్త: సత్యా శ్రీధర్, డి.నెం.15-129, శ్రీనివాస నగర్, మధురవాడ, విశాఖపట్నం - 530041. వేరొక చిరునామా: శ్రీమతి సత్యా జ్యోతి, భర్త : సత్యా శ్రీధర్, డి.నెం.47-7-37ఎ, ఫ్లాట్ నెం.201, 1వ అంతస్తు, యలమంచిలి స్క్వేర్, గుణదల, విజయవాడ - 520004. శ్రీ సత్యా శ్రీధర్, తండ్రి : రాజారావు, 9-6-24, ఫ్లాట్ నెం.401, రమ్య ఎన్‌క్లేవ్, ఎల్.బి. కాలనీ, కిరాణా పాలెం, కిరాణా పార్క్ దగ్గర, విశాఖపట్నం - 530017. వేరొక చిరునామా: శ్రీ సత్యా శ్రీధర్, తండ్రి : రాజారావు, డి.నెం.15-129, శ్రీనివాస నగర్, మధురవాడ, విశాఖపట్నం - 530041. వేరొక చిరునామా: శ్రీ సత్యా శ్రీధర్, తండ్రి : రాజారావు, డి.నెం.47-7-37ఎ, ఫ్లాట్ నెం.201, 1వ అంతస్తు, యలమంచిలి స్క్వేర్, గుణదల, విజయవాడ - 520004. వారు డిమాండ్ నోటీసు తేదీ:16-12-2025 ప్రకారం తేదీ:16-12-2025 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము రూ.90,69,971/- (అక్షరాల తొంభై లక్షల అరవై తొమ్మిది వేల తొమ్మిది వందల డెబ్బై ఒక్క రూపాయలు మాత్రమే) + తేదీ.17.12.2025 నుండి తదుపరి వడ్డీ, ఖర్చు మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలు మొదలగునవి (తదుపరి జమలు ఉన్నచో తీసివేయబడును) వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి వారినే భౌతిక స్వాధీనత పరచుకోబడిన బ్యాంక్ తనఖాలో నున్న దిగువ వివరించిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా ఉన్నది అలానే" ఏది ఎలా వుంటే అలానే" "అక్కడ ఏది ఉన్నదో అది" మరియు "రికోర్స్ లేకుండా" పద్ధతిపై" తేదీ: 26-11-2026న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీతలు ఇందుమూలముగా సూచించబడుచున్నది.

షెడ్యూల్ ఆస్తి వివరములు:
సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.2674/2018, తేది.26.04.2018, పటమట ఎస్ఆర్ఓ, విజయవాడ ప్రకారం శ్రీ సత్యా శ్రీధర్, తండ్రి : రాజారావు గారి పేరున గల ఆస్తి : షెడ్యూల్-ఎ: కృష్ణాజిల్లా, విజయవాడ రూరల్ రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, విజయవాడ